


# నవభూమి

## జిల్లా అనుబంధం

11 మే,2025 ఆదివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in




## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ప్రభుత్వ ఫలాలను ప్రతి పేదవాడికి అందేలా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది
- అధికారులు ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే పూర్తి దిశలోకి రాలేదు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**కొత్తగూడెం / అశ్వారావుపేట మే 10 నవభూమి ప్రతినిధి:** ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎటువంటి మొహమాటలు లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హెచ్చరించారు. అశ్వారావుపేట లో శనివారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ మూడున్నర కోట్ల మంది ప్రజలకు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిందని వాళ్ల నమ్మకాన్ని వాళ్ళ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అధికారుల భాగస్వామ్యంతోనే పాలన ప్రజలకు అందించాలని, ప్రజలకు అందించ లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుంది కాబట్టి బలమైన ప్రజాస్వామ్య రాష్ట్రంగా బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా దేశంలోనే రైజింగ్ తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణ మోడల్ గా ఈరోజు దేశం మన వైపు చూస్తున్న క్రమంలో ప్రభుత్వంతో పాటు అధికారుల కు కూడా విజయాలలో భాగస్వామ్యం ఉంటుందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయింది కానీ ఇంకా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే పూర్తి దిశలోకి రాలేదని, రావల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనను సామాన్య ప్రజలకు,గిరిజన ప్రాంతాల అభివృద్ధి చేయడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్ సంబంధించి ఏవైతే గతంలో డ్యామేజ్ అయిన ట్యాంకులు మరియు నూతనంగా మంజూరైన పనులు ఈ సీజన్లో పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో గిరిజన ప్రాంతంలో వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు ఐటిడిఏ మూడు శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సన్న బియ్యం పథకం అమలులో భాగంగా అర్హులైన వాళ్లకి ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని ఇంకా మిగిలిన వారిని కూడా గుర్తించి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక ఆలోచనతో రూపొందించిన రాజీవ్ యువ వికాసం లో భాగంగా నియోజకవర్గానికి 4500 మందికి ఒక్కొక్కరికి 5 లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు మరియు శాసనసభ్యులు పూర్తి సహకారం అందిస్తారని, ప్రభుత్వ ఆలోచనలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లే ప్రధానమైన పాత్ర అధికారులు బాధ్యతాయుతమైన ఉద్యోగస్తులపైనే ఉందని మంత్రి తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి కొరకు అధికారులు స్థానిక శాసనసభ్యుల సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముగ్గురు తహసీల్దార్ల బదిలీ

**కొత్తగూడెం మే 10 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కలెక్టరేట్‌లో ప్రోటోకాల్ అధికారిగా ఉన్న దారా ప్రసాద్ ను పాల్వంచ తహసిల్దారుగా, పాల్వంచ తహసిల్దార్‌గా పనిచేస్తున్న జి వివేక్ ను బూర్గంపాడుకు బదిలీ చేశారు. బూర్గంపాడు తహసిల్దార్ ముజాహిద్ కలెక్టరేట్ ప్రోటోకాల్ అధికారిగా బదిలీ చేస్తూ కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దార్లు కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించారు.

## రైల్వే స్టేషన్ పనులు పూర్తయ్యేదెప్పుడు

- ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి ఆగ్రహం



**కొత్తగూడెం మే 10 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం రైల్వే స్టేషన్ (భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్) పనులు శనివారం పరిశీలించిన ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి పనుల జాప్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న ఆలస్యంపై ఖమ్మం ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనుకున్న సమయంలో పనులు జరగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, గుత్తేదారు కు ఫోన్ చేసి పనులు ఎంత వరకు పూర్తయ్యాయని, ఎందుకు పనులు ఆలస్యంగా నడుస్తున్నాయని ప్రశ్నించిన ఎంపి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న పనుల పరిశీలించిన ఎంపి రఘు రాంరెడ్డి వీలైనంత త్వరలోనే పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎంపి వెంట మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌కం టాక్స్ అధికారి జీవన్ లాల్ అరెస్ట్

- అవినీతి ఊబిలో ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు
- ఏసీబీ, సిబిఐ వలలో భద్రాద్రి జిల్లాకు చెందిన అధికారులు
- కాళేశ్వరం ఈఎన్సీ హరీరామ్
- ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్







**కొత్తగూడెం మే 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు ఒకరు ఎసిబికి మరొకరు సిబిఐ కి అవినీతి ఆరోపణలతో చిక్కడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డకు చెందిన కాళేశ్వరం ఈ ఎన్ సి హరీరామ్ ను ఇటీవల అవినీతి ఆరోపణలపై ఏసీబీ అరెస్టు చేసింది. రాష్ట్రంలో 15 చోట్ల హరి రామ్ ఆస్తులపై విచారణ నిర్వహించారు. అనధికారికంగా ఆయన ఆస్తులు దాదాపు 300 కోట్ల రూపాయలు ఉంటాయని అంచనా దీంతో ఆయన అరెస్ట్ చేశారు. జూలూరుపాడు మండలం పాపకొల్లుకు చెందిన రాష్ట్ర ఆదాయ పన్ను అధికారి, వైరా మాజీ ఎమ్మెల్యే తనయుడు లావుడియా జీవన్ లాల్ రూ.70 లక్షల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరకడంతో సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో నలుగురు మధ్యవర్తులు అరెస్ట్ అయ్యారు. విశాఖపట్నం, హైదరాబాద్, ఢిల్లీ, ఖమ్మంతదితర ప్రాంతాల్లో సిబిఐ సోదాలు నిర్వహించింది. ఇలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెందిన ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు అవినీతి ఆరోపణలపై అరెస్ట్ కావడం సంచలనాత్మకంగా, చర్చనీయాంశంగా మారింది

## క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్





**కొత్తగూడెం మే 10 నవభూమి ప్రతినిధి:** శనివారం రెండవ రోజు మొదటి మ్యాచ్ కార్పొరేట్ టీం తో కొత్తగూడెం రీజియన్ టీం తలపడింది. ముందుగా కొత్తగూడెం రీజియన్ టీం బ్యాటింగ్ చేసి 15 ఓవర్లకు 129 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక కార్పొరేట్ టీం 7 వికెట్లు కోల్పోయి 130 పరుగులు సాధించి విజయం సాధించింది. రెండో మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీం తో రామగుండం రీజియన్ టీం తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 7 వికెట్ నష్టపోయి105 పరుగులు చేయగా రామగుండం రీజియన్ టీం మూడు వికెట్ల కోల్పోయి 106 పరుగులు చేసి విజయం సాధించింది. మూడో మ్యాచ్ కార్పొరేట్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడగా మొదటిగా బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి రీజియన్ టీం ఐదు వికెట్ కోల్పోయి 158 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది కార్పొరేట్ టీం బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది

## వినూత్న ప్రచారం, యువతకు సందేశం





**తిరుమలాయపాలెం నవభూమి మే 10-** మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం నిర్వహించారు మండల పరిధిలోని పిండిప్రోలు వారాంతపు సంతలో మాదకద్రవ్యాలపై శనివారం ఫ్లెక్సీలో కరపత్రాలతో యువత మేలుకో డ్రగ్స్ ను తరిమేద్దాం విజయం సాధిద్దామని కోరుతూ రద్దీ ప్రాంతాల్లో మైక్ లో ప్రచారం నిర్వహించారు యువతను సన్మార్గంలో నడిపించేందుకు తన వంతు గా జాతర జరిగే సంతాలలో ఆయా ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ తాత రవీందర్ సొంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, మే10, (నవభూమి ప్రతినిధి) :** బేగంపేట్ డివిజన్ అధ్యక్షుడు రమేష్ జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో శనిశ్వరునికి తైలాభిషేకం



**పాల్వంచటౌన్ మే 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ సింధూర్ లో భారత సైనికులు విజయవంతం కావాలని కాంక్షిస్తూ శనివారం పెద్దమ్మ తల్లి సన్నిధిలో సకలజనుల సంక్షేమం సంకల్పంతో సంపూర్ణ భగవద్గీత పారాయణ 18 అధ్యాయాలు, 700 శ్లోకాలను ధనియాకుల మానస, బండారి ఆశ, పసుమర్తి శిల్ప, సంక స్వాతి, కృష్ణవేణి లు పారాయణం చేయడం జరిగిందన్నారు. శనిత్రయోదశి సందర్భంగా శనిశ్వరునికి తైలాభిషేకం తదితర పూజ కార్యక్రమాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవు గాని పాపారావు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



**ఈనెల 12న దేవాలయంలో చండీ హెూమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హెూమం సోమవారం నిర్వహించనున్నారు. ఈ చండీ హెూమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు కలుగుతాయన్నారు. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయన్నారు. చండీ హెూమంలో పాల్గొనే భక్తులు ముందుగా కాని అదే రోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవాలన్నారు. చండీహెూమంలో పాల్గొనే దంపతులకు శేష వస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యక్షంగా పాల్గొని అవకాశం లేని వారి పేర సంకల్పం చేసి హెూమం నిర్వహించనున్నారు. సాంప్రదాయ దుస్తులు, మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర, ధరించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 630 3408458 వారిని సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి తెలిపారు

# ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇళ్ళు ఇస్తారా

**చర్ల మే 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో భారీగా అక్రమాలు పేద ప్రజలకు అన్యాయం చేస్తే పోరాటం తప్పదని సిఐటియు మండల నాయకులు శ్రీగణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్ బాలాజీ సింగ్ అన్నారు. చర్ల మండలంలో ఇప్పటికే ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ లబ్ధి పొందుతున్న వారి పేర్లు లబ్ధిదారుల ఎంపిక జాబితాలో దర్శనమిస్తున్నాయి. కొంతమంది నాయకులు అధికారులు ఏకమై భారీగా అక్రమాలకు పాల్పడినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే పక్కా ఇల్లు ఉన్న వారి పేర్లు లిస్ట్ లో దర్శనమిస్తున్నాయి. అక్రమాల వల్ల అసలైన పేదలకు అన్యాయం జరిగితే తాము పోరాటానికి సిద్ధంగా ఉన్నామని సిఐటియు చర్ల మండల నాయకులు శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండలాధ్యక్షులు పామర్ బాలాజీ సింగ్ తెలిపారు. చర్లలో జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో బాలాజీ మాట్లాడారు. మండలంలో కొంతమంది నాయకులు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారని, గ్రామసభల ద్వారా ఎంపికైన లబ్ధిదారుల జాబితాను పక్కనపెట్టి కొంతమంది నాయకులు సొంత జాబితాను సిద్ధం చేసి అక్రమాలకు తెర తీశారని విమర్శించారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయవలసిన అధికారులు కొంతమంది నాయకుల ఒత్తిడిలకు లొంగి అసలైన పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక మండలానికి ఒక కోడి ఊరికి ఒక ఈక అన్నచందంగా ఉందని తెలిపారు. మండల కేంద్రం సహా అనేక గ్రామాల ప్రజలకు లబ్ధిదారుల ఎంపికలో నిజమైన వారికి స్థానం దక్కలేదని తెలిపారు. ఇప్పటికైనా మండలాధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను నిర్వహించాలని అధికారులు సర్వే వివరాలను మండలంలోని ఎంపీడీవో ఎంఆర్ఓ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలో రహస్యాలను పాటించడం ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి చెందిన కొందరు నాయకులు అధికారులను వెంటబెట్టుకొని రహస్యంగా సర్వేలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హత లేనివారికిఇల్లులుకేటాయించినందుకు గాను భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయని, ఈ వాస్తవాలు అన్నిటిని అధికారులు గ్రహించాలని సిఐటియు మండల నాయకులు పామర్ బాలాజీ సింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు లబ్ధిదారులకు ప్రజాపాలనలోనూ మండల గ్రామ పంచాయతీ కార్యాలయాలలోనూ ఇచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవాలని లేని ఎడల పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆటో రంగంలో పనిచేస్తున్న అత్యంత పేదలైన పూరిల్లలో ఉండే వారికి సైతం లబ్ధిదారుల ఎంపికలో పేర్లు రాలేదని గత లిస్టులో వచ్చిన పేర్లను సైతం కొంతమంది నాయకులు తమ స్వలాభాల కోసం తొలగించి వారికి నచ్చిన వారి పేర్లు చేర్పించారని ఈ వైఖరి మండల ప్రజలకు అన్యాయం చేసే విధంగా ఉందని ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని లేదంటే ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ మండల నాయకులు రాచకొండ సంజీవరావు, గోలి వినయ్ కోడి రెక్కల వెంకట్రావు,కొంగ రాజు, ముకుందం,రాము, సిద్దు,మహేష్ అర్జున్, సాయి పాల్గొన్నారు

**ఇళ్ల ఎంపికలో భారీగా అక్రమాలు: సీఐటీయు**



# మీనవోలులో శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం వేడుకలు

**ఎర్రుపాలెం, నవభూమి, మే10:** మండల పరిధిలోని మీనవోలు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు కాశవఝల రాముఆధ్వర్యంలోశ్రీలక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణమహెూత్సవ వేడుకలను వేదమంత్రాల నడుమున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులురాము మాట్లాడుతూ నరసింహ అవతారము, నారసింహుడు, నరహరి,ఇవన్నీ శ్రీమహావిష్ణువు,నాలుగో అవతారాన్ని వర్ణించి, హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు, సాదుపరిరక్షణ కొరకు, దుష్ట శిక్షణ కొరకు, ఆయన ఎన్నోఅవతారాలలో అవతరించా రని అన్నారు.అలాంటి అవతారాల్లో 21 ముఖ్య అవతారాలను ఏకవిశాంతి అవతారములు అని,వీటిలోఅతిముఖ్య మైనవి 10 అవతారాలను దశావతారాలు అంటారని అన్నారు.ఈ దశావతారాలలో నాలుగవఅవతారం



నారసింహవతారం, మహా లక్ష్మిని సంబోధించే శ్రీ పదాని చేర్చి శ్రీనార సింహుడు నిస్మరిస్తారని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు

# రామానుజరం గ్రామంలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ





**మణుగూరు మే 10 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం పరిధిలోని రామానుజారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు హోడ్ అక్ కమిటీ బాధ్యులు వాసిరెడ్డి చలపతిరావు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లీడి లోకేష్, యలమాటి పూర్ణ, దారపునేని హరి, పొగాకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోల్ తండ గ్రామంలోని బొడ్రాయి పూజ కార్యక్రమం

## పాల్గొన్న, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ





**తిరుమలాయపాలెం నవభూమి మే 10-** తిరుమలయపాలెం మండల పరిధిలోని గోల్ తండా గ్రామం లో బొడ్రాయి వేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిచారు అనంతరం వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాల్గొన మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నాగేష్ గౌడ్ పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ చీకటి శ్రీను కాంగ్రెస్ నాయకులు బానోత్ ప్రసాద్ బానోతు శివాజీ బానోత్ సయ్యద్ సైదా పంతులు తిమ్మిడి వెంకట్ జడల రమేష్ షేక్ సైదా మదార్ దావుద్ గోల్ తండ మాజీ సర్పంచ్ రంగా రమేష్ వీరన్న రాజేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సరస్వతి పుష్కరాలకు రండి!

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే11:** రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజా అయ్యర్ కు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు ఆహ్వానం మే 15 నుండి 26 వరకూ సరస్వతి పుష్కరాలు, సరస్వతి పుష్కరాల్లో పాల్గొనాలనీ రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజా అయ్యర్ కు ఆహ్వానం పత్రిక అందింది. ఆ శాఖ డైరెక్టర్ వెంకట్రావు ఆమెను సచివాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు

# కేటీపీఎస్ ఆరో దశ నిర్మాణ కార్మికులను పనిలోకి తీసుకోవాలి

## ■ ఐఎఫ్‌టియు డిమాండ్





**పాల్వంచ టౌన్ మే 10 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కేటీపీఎస్ ఆరవదశ నిర్మాణ కార్మికులను విధుల్లోకి తీసుకొని ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరుతూ గత 46 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు బృందం శనివారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం దీక్ష శిబిరంలో కార్మికులను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఉపాధ్యక్షులు జే సీతారామయ్య మాట్లాడుతూ 2008 నుండి 2013 వరకు జరిగిన ఆరవ దశ నిర్మాణంలో ఉన్న కార్మికులను ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రకటన లేకుండా 450 మందికి పైగా కార్మికులని తొలగించారన్నారు. ఇది చట్టరీత్యా రాజ్యాంగ రీత్యా విరుద్ధమని అన్నారు. టిడిపి ఎస్ ఏడవ దశ నిర్మాణంలో ఆరవ దశ నిర్మాణ తరువాత కార్మికులు తీసుకుంటామని హామీ ఇచ్చి ఆ హామీలను కూడా పక్కకు పెట్టి 450 మంది కార్మికులను పని లేకుండా నట్టేట ముంచారని అన్నారు. ఏజెన్సీలో ఐదవ, ఆరవ షెడ్యూల్ అయినప్పటికి ఆదివాసి గిరిజనులను మోసం చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. గత 46 రోజులుగా మండే ఎండలో మాడుతూ నిరాహార దీక్షలు చేస్తున్నారని కార్మికులని ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యానికి ఉందని అన్నారు. ఈ కార్మికులు పని మీదనే ఆధారపడి అనేకమంది కుటుంబాలు ఉన్నాయని ఈ పని మీదనే ఆధారపడి పిల్లల వివాహాలు, బ్యాంకులలో అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు చేశారని ఒక్కసారిగా ఉద్యోగం పోవడంతో బతుకు భారంగా మారిందని అన్నారు. తక్షణమే గత 46 రోజులుగా సమ్మె చేస్తున్న కేటీపీఎస్ ఆరవ దశ నిర్మాణ కార్మికులను పనులలో తీసుకోవాలని వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐఎఫ్టియు యూనియన్ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలు చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, పాల్వంచ ఏరియా నాయకులు కే నరసింహ రావు, మంకేన వెంకటేశ్వర్లు,నిమ్మల భాస్కర్, మల్లేష్, ఆరవ దశ నిర్మాణ కార్మికులు లక్ష్మణ్ హాతిరం, వీరేష్, వెంకన్న, లక్ష్మీ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వెంకటేశ్వరునికి సర్వాంగాభిషేకం ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, నవభూమి, మే10 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,రాజీవ్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగ అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారు,అమ్మవార్లముత్యాలకవచ అలంకారరూపంతో భక్తులకు దర్శన మిచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు.స్వామి వారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీని వాస శర్మ ఆధ్వర్యంలో కంకణాల ధారణ, మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక,కల్యాణమునుఅంగరంగ వైభవం గా నిర్వహించారు.భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.శ్రీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు విసన కర్ర మామిడి పండ్లు పంపిణీ చేశారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చకులు ఎం వెంకటరమణ, మురళీమోహన్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే రైతాంగ సదస్సులు



**ఎర్రుపాలెం, నవభూమి,మే10 :** రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు రైతులను సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తా మని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య పిలుపు నిచ్చారు.మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో శుక్రవారంరాత్రి రైతు సంఘం నాయకులు లగడపాటి అప్పారావు అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపుకార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పాసుపుస్త కాలు కలిగినరైతులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేసినట్లు కౌలు రైతులకు పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.భూభారతి చట్టంలో పట్టాదారు కాలంతోపాటు అనుభవదారుకాలం పున రుద్ధరణ చేయాలని అన్నారు.మండలం లో అన్సైడ్ భూములు,ఇతర భూములు సాగు చేస్తున్న సన్న,చిన్నకారు రైతులకు పట్టాదారు పాస్పుస్తకాలుమంజూరుచేయా లని అన్నారు. ప్రతిరైతుకు భూదార్ కార్డు లు అందించాలని అన్నారు. మండలానికి నాగార్జునసాగర్ జలాలను మూడవ జోన్ నుండి రెండవ జోనులోకి మార్చాలని, కట్లేరు ప్రాజెక్టును స్థిరీకరించి సాగునీరు నిలుపుదల కోసం ప్రాజెక్టులో పేరుకు పోయిన సిల్ట్ నుతొలగించాలనిఅన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, సాగునీరు,గిట్టు బాటు ధరల కొసం, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19 వ తారీఖున మండల కేంద్రంలో మండల స్థాయి రైతు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతాంగ సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి సదస్సుజయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.రేమిడిచర్ల గ్రామంలో రైతుసంఘం నూతన గ్రామకమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా కొండేపాటి శివయ్య, లగడపాటి అప్పారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు,కెవిపిఎస్ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు,కొండేపాటి గురవయ్య, చిన్న, నరసింహారావు, రమేష్, దుర్గారావు, శ్రీను, నాగేశ్వరరావు, రమేష్, రామారావు తదితరుల పాల్గొన్నారు

## సింగరేణి అధికారులతో ఎంపీ రఘురాంరెడ్డి సమీక్ష



**కొత్తగూడెం మే 10 నవభూమి ప్రతినిధి:** ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. ముందుగా సింగరేణి డైరెక్టర్ పా పీ వీ కే వెంకటేశ్వర్లు, డైరెక్టర్ సత్యనారాయణ, ఎంపీ కి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సింగరేణి ఆస్పత్రిలో వైద్యులు నియామకం, ఉద్యోగుల కు కావాల్సిన సౌకర్యాలు సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, జిఎంలు కవితా నాయుడు, జివి.కిరణ్ కుమార్, సిహెచ్.లక్ష్మినారాయణ, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ లు పీతాంబరరావు, ఎండి.రజాక్ పాల్గొన్నారు.

## నవ దంపతులను అశీర్వదించిన మీడియా సభ్యులు



**అన్నపురెడ్డిపల్లి మే 10 నవభూమి:** స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ చంద్రశేఖర్ సోదరుడు అశోక్ కుమార్ కు ఇటీవల వివాహం జరగగా వారి స్వగ్రామం పెనుబల్లి మండలం టేకులపల్లిలో రిసెప్షన్ లో నవ దంపతులకు బహుకరణ అందజేసిన మండల మీడియా టిడబ్ల్యూజెఎప్ సభ్యులు

## అందరికీ అండగా నేనుంటా: మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి మే 10-** పాలేరు నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపాద వచ్చిన నీ వెన్నంటి ఉండి అందరికీ అండగా ఉంటానని పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ అధ్యక్షులు గౌరీ మల్లయ్య మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ద్వారా విషయం తెలుస్తున్న కందాల ఉపేందర్ రెడ్డి ఆ గ్రామం వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చినా మీ వెన్నంటి ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం ముందు ఉంటానని అభయం ఇచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న పార్టీ నాయకులు ఆర్మీ రవి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందజేసిన కాంగ్రెస్ నేత నరేష్ రెడ్డి













**తిరుమలాయపాలెం నవభూమి 10 –** తిరుమలాయపాలెం మండలంలో వివిధ గ్రామాల్లో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలు అందజేశారు. జల్లేపల్లి గ్రామంలో రేఖ అశోక్ కుమార్ దివ్యలా పెళ్లి వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం వారికి నూతన వస్త్రాలను అందజేశారు అదేవిధంగా కేశవాపురం గ్రామంలో బే జ్జనబోయిన ప్రేమ్ కుమార్ శ్రావణి పెళ్లి వేడుకలలో పాల్గొని వారికి నూతన వస్త్రాలు బహుకరించారు ఏనుకుంట తండాలో భానోత్ పరమేష్ లోహిత వివాహ వేడుకల్లో పాల్గొన్నారు వారిని ఆశీర్వదించి నూతన వధూవరులకు నూతన వస్త్రాలు అందజేశారు అనంతరం గోల్ తండా గ్రామంలో శ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్తులంద సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమన్ రెడ్డి పోట్ల కిరణ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ టీ క్యా రాంబాబు రమేష్ సేవ రంగా శంకర్ మనుసు యాదగిరి సుధాకర్ కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## తునికాకు యాబై కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలి



**గార్ల, నవభూమి,మే 10:** యాభై తునికాకు కట్టాకు ఐదు రూపాయలు, పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని, ఉల్టా, పల్టా లోడింగ్ చార్జీలను ప్రతి సంవత్సరం 10 శాతం పెంచి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మండా రాజన్న, తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ డిమాండ్ చేశారు. గార్ల, బయ్యారం మండలాల్లో నిర్వహిస్తున్న తునికాకు కల్లాలను శని వారం వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ గిరిజన సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఏజెన్సీ మండలాలలో వేలాదిమంది తునికాకు కూలీలు, గిరిజనులకు జీవనాధారంగా రెండవ పంటగా తునికాకు సేకరణ ఉన్నదని, గిరిజనులు, పేదలకు తునికాకు సేకరణ ఉపాధిని కల్పిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచి నేరుగా ఆకు సేకరించాలని డిమాండ్ చేశారు. తూనికాకు కాలం పూర్తి కావస్తున్న ఇంకా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు టెండర్లు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. తునికాకు కాంట్రాక్టర్లు వేలంలో టెండర్లు దక్కించుకున్న ఆకు సేకరణ ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తునికాకు సేకరణ చేసే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఎక్స్ గ్రేషియా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, టీజీఎస్ నాయకులు బానోత్ వెంకన్న నాయక్, వంగూరి వెంకటేశ్వర్లు, చింత నాగరాజు, రామ్మూర్తి, బాబు, తదితరులు పాల్గొన్నారు

## ఇండియాతో పెట్టుకుంటే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ ఉండదు



**ఖమ్మం నవభూమి,మే 10:** పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై గత మూడు రోజులుగా ఆపరేషన్ సిందుర్ కొనసాగుతోందని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఇవాళ(శుక్రవారం) ఖమ్మంలో ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా వన్ నేషన్...వన్ ఎలక్షన్‌పై అవగాహన సదస్సులో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. అనంతరం రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్ అవసరమా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో కులం అడిగి అడబిడ్డల ముందే భర్తను చంపితే ఏం చేయాలని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. ఇజ్రాయిల్ తమ దేశ పౌరులపై బాంబులు వేసిందని గాజా అనే పట్టణం లేకుండా ఇజ్రాయిల్ చేసిందని గుర్తుచేశారు. పాకిస్థాన్ పైశాచికత్వానికి గట్టిగా సమాధానం చెబుతున్నామని అన్నారు. భారతదేశం యుద్ధం చేయాలనుకుంటే ప్రపంచ చిత్రపటంలో పాకిస్థాన్ లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఇద్దరు ఆడబిడ్డల నాయకత్వంలో పాకిస్తాన్‌పై దాడులు చేశామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పాకిస్థాన్ పౌరులను ఇబ్బందులు పెట్టలే...ఉగ్రవాద సెంటర్‌లో శిక్షణ ఇస్తున్న వాటిని మాత్రమే ధ్వంసం చేశామని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. పాకిస్తాన్ పది రోజుల్లో ప్రపంచ చిత్రపటంలో లేకుండా పోతుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీపై ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో రోహింగ్యాలు, మదర్సాలు, పాకిస్థానీలను, బంగ్లాదేశ్ వాళ్లని వెంటనే ఏరి బయటకు పంపించడమే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సీఎం రేవంత్‌రెడ్డి మద్దతు పలకడమని అన్నారు. ప్రభుత్వ సొమ్ము తింటున్న ప్రొఫెసర్లను ఉగ్రవాదులకు అనుకూలంగా మాట్లాడితే దేశ ద్రోహం కిందకు వస్తుందని.. వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు

# గార్లలో అఖిల పక్షం శాంతి ర్యాలీ




**గార్ల, నవభూమి,మే 10:** మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపారని, కగార్ ఆపరేషన్ ను నిలుపుదల చేయాలని, సింధూర్ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులు అర్పిస్తూ మండల అఖిల పక్షం నాయకులు శనివారం గార్ల లో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ గార్ల మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, సిపిఎం, న్యూ డెమోక్రసి, సిపిఐ పార్టీల మండల కార్యదర్శులు అలవాల సత్యవతి, జి. సక్రు, జంపాల వెంకన్న,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్, ఐద్వా మండల కార్యదర్శి నాగమణి, జంపాల విశ్వ, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు

# సిపిఐ కార్యకర్తకు కమలాకర్ పరామర్శ



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 10:** అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు ఉసికల రవి తండ్రి సిపిఐ సీనియర్ కార్యకర్త స్వామి పెరాలసిస్ తో ఖమ్మం నగరంలోని మమతా హాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ ఆసుపత్రి వద్దకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు. అలాగే సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం భార్య, కుమారులకు అధైర్య పడవద్దని, సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కళింగి మోహన్ రావు, పల్లె నరసింహారావు, బొప్పి గాంధీ, జంగాల ఉపేందర్, దాసరి సత్యనారాయణ, ఉసికల కోటి (కుమారుడు) ఉన్నారు.

# అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్

### గచ్చిబౌలి స్టేడియం వద్ద మహిళా సంఘాల ఆందోళన

### నిరసనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 10:** ప్రపంచ సుందరి అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గచ్చిబౌలి స్టేడియం వద్ద మహిళా సంఘాల నాయకురాళ్ళు ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే సమయానికి ముందు పీఓడబ్ల్యు, చైతన్య మహిళా సంఘం, ఇతర సంఘాలకు చెందిన పలువురు మహిళలు అకస్మాత్తుగా స్టేడియం వైపు దూసుకొచ్చారు. బందోబస్తులో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. అందాల పోటీలను రద్దు చేయాలని మహిళల అందాలతో వ్యాపారం చేయడం మానుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు నినాదాలు చేశారు. అందాల పోటీలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులకు ఆందోళనకారులకు మధ్య కొంతసేపు తోపులాట జరిగింది. అనంతరం నిరసనకారులను అదుపులోకి తీసుకొని వ్యానులో ఎక్కించి పోలీస్ స్టేషనుకు తరలించారు

# దొరల పాలన కోసం దోపిడీదారులు ఏకమవుతున్నారు

- కెసిఆర్ నువ్వు, నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయమా?
- కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు తెచ్చి గోదావరిలో పోశారు
- బిఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క





**కొత్తగూడెం / అశ్వారావుపేట మే 10 నవభూమి ప్రతినిధి:** దొరల పాలన కోసం దోపిడీదారులు ఏకమవుతున్నారని, తస్మాత్ జాగ్రత్త అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజలను హెచ్చరించారు. కెసిఆర్ నువ్వు, నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయమా? అంటూ ఆయన బిఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. శనివారం అశ్వరావుపేట లో విద్యుత్ సబ్ స్టేషన్ ల శంకుస్థాపన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా? అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామన్నారు. ఏ ఒక్క రైతు , విద్యుత్ వినియోగదారుడు ఇబ్బంది పడకూడదని ఎమ్మెల్యే విన్నపంతో అశ్వారావుపేట లో ఆరు సబ్ స్టేషన్ లు మంజూరు చేసామన్నారు. ఒకే నియోజకవర్గంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన టి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసిందని ఎద్దేవా చేశారు. అడ్డగోలుగా సంపాదించిన డబ్బు ఫామ్ హౌస్ నుండి ఖర్చు పెడుతూ సభలు పెట్టి నోటికొచ్చినట్టు మాట్లాడతారని విమర్శించారు. బి ఆర్ ఎస్ ఇచ్చిన హామీ ఒక్కటైన అమలు చేశారా? ఏ హామీలు నెరవేర్చలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు తెచ్చి గోదావరిలో పోశారని ఏడు లక్షల కోట్లు అప్పు మా మీద పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు ఒకేసారి మంజూరు చేసుకున్నామని పదేళ్ళలో ఒక్క సారైనా గ్రూప్ వన్ పరీక్ష పెట్టారా ఏడాదిలో 57 వేల ఉద్యోగాలు ఇచ్చాం, మరో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చే పనిలో ఉన్నామన్నారు. 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగులకు ఆసరా కల్పిస్తున్నామని కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం తాము ఆపలేదు ఇంకా పెంచి పథకాలు అమలు చేసామన్నారు. ధనిక రాష్ట్రాన్ని దివాళా తీసిన నీకు పదేళ్లలో సన్న బియ్యం ఇచ్చే సోయి రాలేదని దెప్పి పొడిచారు. 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టామని వివరించారు. మీ పదేళ్ల పాలనలో గిరిజన నియోజక వర్గాల్లో అటవీ పట్టా భూముల సాగు విషయంలో మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టారు. తాము 12,500 కోట్ల నిధులతో గిరిజనులు వ్యవసాయం కోసం ఇందిర గిరి జల వికాస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి ఎన్నికల హామీ అమలు చేశామన్నారు. పేదలకు సాయం చేయడానికి కేసీఆర్ కి, కేటీఆర్, కేసీఆర్ అల్లుడికి మనసు రాలేదన్నారు. స్వర్గీయ వైఎస్సార్ ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ నీ మీరు మూలకు పడేశారు, మేము వైద్యం పరిమితిని 10 లక్షలకు పెంచి 90 లక్షల కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, స్త్రీ లకు ఉచిత బస్ పథకం అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఉచిత బస్ పథకం ఆపేయాలని కేసీర్ అంటున్నాడని ఆరోపించారు. పోషకాహారం ఇవ్వాల్సిన హాస్టల్స్ విషయం లో పదేళ్ల కేసీఆర్ పట్టించుకోలేదని. తాము అధికారంలోకి రాగానే డైట్ చార్జీలు 40% కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని, ప్రతి విద్యార్థి ప్రపంచ తో పోటీపడేలా ఉండాలని ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలకు తగ్గకుండా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తామన్నారు. పదేళ్లు రాష్ట్ర సంపద మొత్తం దోచుకుని వరంగల్ సభలో కేసీఆర్ కాంగ్రెస్ మీద బురదజల్లారు. ఇందిరా క్రాంతి ద్వారా 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రతి మహిళ తలెత్తుకుని బతికేల చేస్తాం. రాష్ట్ర సంపద నాలుగు కోట్ల ప్రజలకి పంచుతాం తప్ప కేసీఆర్ మాదిరి దోచుకోమని వివరించారు





# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం,నవభూమి,మే 10:** జమలా పురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్న దాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు జమలాపురం గ్రామానికిచెందిన కొండ్రురవితేజ, స్వర్ణలత దంపతులవితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతలసహకారంతోఅన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన భక్తులు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వర చంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,కాకు మాను లీలాకృష్ణ,



సోప్పవరపు శ్రీనివాస రావు, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన



**ఖమ్మం జిల్లా మే 10 నవభూమి ప్రతినిధి:** నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..**

ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తిచేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం**

ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని, పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

**పేద వారికి వైద్యం అందుబాటులో ఉండాలి**

మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీవర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటులో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# దశాబ్దాలుగా వెనుకబడ్డ అశ్వారావుపేట

■ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**కొత్తగూడెం / అశ్వారావుపేట మే 10 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం పార్కల గండిలో రూ. 2.24 కోట్లతో అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం లో రూ.3.10కోట్లతో, తిరుమలకుంట లో రూ.3.15కోట్లతో, కావడిగుండ్ల లో రూ.2.24కోట్లతో, అశ్వారావుపేట పట్టణంలో రూ.2.53కోట్లతో నూతనంగా చేపట్టబోయే 33/11 కెవి సబ్ స్టేషన్ లకు ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎం పీ రామ సహాయం రఘు రామిరెడ్డి, ఎమ్మెల్యే లతో కలసిశనివారం శంకుస్థాపనకు చేసిన అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. అదేవిధంగా రూ.24.46కోట్ల అంచనా వ్యయంతో 33కెవి ఫీచర్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టే కార్యక్రమం అశ్వారావుపేట నియోజకవర్గంలోని పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంది, అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం... అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నామన్నారు. వైఎస్సార్ హయాంలో ప్రతీ తండాకు, ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుందని. ఎనిమిదో అద్భుతం కాళేశ్వరం కడుతున్నాం అని చెప్పి రాష్ట్రాన్ని దోచుకున్న ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. వాటన్నిటిని తట్టుకుని వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ ఎన్నికల్లో ఇచిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఎవరికీ ఉపయోగపడని ధరణినీ పక్కన పెట్టి ప్రతీ ఒక్కరికీ ఉపయోగ పడేలా భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చామన్నారు. విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నాం, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చాం, రాజీవ్ యువ వికాస్ పేరుతో త్వరలోనే ప్రతీ నిరుద్యోగికి ఉపాధి కల్పించేందుకు లోన్లు ఇస్తామన్నార.- గత ప్రభుత్వంలో కోళ్ల ఫారాల్లో, పాడుబడిన రైస్ మిల్లుల్లో ఉన్న గురుకులను పక్కన పెట్టీ ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాయలతో గురుకులాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. మనసుంటే మార్గం ఉంటుంది. పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నామన్నార- కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం రైతుని రాజును చేశాం... రుణమాఫీని సక్రమంగా అమలు చేశాం, రైతు బంధు ఇచ్చాం. వర్షాకాలంలో సన్నాలకి బోనస్ ఇచ్చాం... యాసంగిలో కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 8లక్షల 19వేల కోట్ల రూపాయలకు మన ప్రభుత్వం ప్రతీ నెల రూ. 6500 కోట్లు అస్సలు, వడ్డీ కడుతున్నామన్నారు. పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం- మొదటి విడతలో ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 4.50లక్షల ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఐటిడిఎ పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, గత ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకున్నది కొండంత... మనం కొండంత చేసి గోరంత చెప్పుకుంటున్నామన్నారు. ఐ అండ్ పీఆర్ ద్వారా రూ. 1052కోట్ల రూపాయలను అసత్యపు ప్రచారానికి గత బీఆర్ఎస్ పాలకులు అక్రమంగా వినియోగించుకున్నారని ఆరోపించారు. 16 నెలల నుంచి ఏ విధమైన పాలనను మన ప్రభుత్వం అందిస్తుందో రాబోయే మూడున్నర సంవత్సరాల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అదే విధమైన మంచి సుపరిపాలన అందిస్తారని మనవి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్ రాజు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎమ్మెల్యే లు తెల్లం వెంకట్రావు, రాం దాస్ నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఇండియన్ ఆర్మీకి అండగా ఉందాం





**ఖమ్మం, మే 10 నవభూమి ప్రతినిధి:** భారత్ – పాకిస్థాన్ యుద్ధంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. పాకిస్థాన్‌తో భారతదేశం పోరాడుతోందన్నారు. ఇండియన్ ఆర్మీ వీరోచితంగా పోరాడుతున్నారని కొనియాడారు. భారత సైన్యానికి మద్దతుగా అండగా నిలుద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. ఈరోజు (శుక్రవారం) జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ దివంగత రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం తల్లాడ మండలం మిట్టపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... మాజీ డీసీఎంఎస్ రాయల శేషగిరిరావు ఘనంగా నివాళులర్పించారు. శేషగిరి రావు రైతుల కోసం పోరాడారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు వచ్చాయని.. కానీ జిల్లాకు జరిగిన ప్రయోజనం ఏంటి అని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం.. ఎన్నికలలో గెలవటానికి అఫిడవిట్లు రాసి, బాండ్లు రాసి ప్రమాణాలు చేశారని.. ఆ ప్రమాణాలు ఏమయ్యాయని నిలదీశారు. కేసీఆర్ అమలు జరిపిన పథకాలన్నీ ఎత్తేశారని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేయలేక పోయారని విమర్శించారు. ఆడబిడ్డలకు డబ్బులు, తులం బంగారం అన్నారు ఏది ఏమైందని అడిగారు. ఇప్పుడు బాగుందా మార్పు అని అడిగారు. ఖమ్మం జిల్లాలో మార్పు మార్పు అని కాంగ్రెస్‌కు గుద్దారు ఇప్పుడు ఏమైంది.. ఎక్కడ మార్పు అని నిలదీశారు. 'మీకు కొద్దిగా మాపై బోర్ కొట్టింది. వాళ్లకు ఓట్లు వేశారు. ఇప్పుడు ఏమైంది ' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని.. నిలదీసి తీరతామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అంత నికృష్ట ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. 'ఢిల్లీలో అపాయింట్‌మెంట్స్ ఇవ్వటం లేదు. చెప్పులు ఎత్తుకుపోయే వాడిగా, దొంగలా చూస్తున్నారట. దొంగను దొంగలా చూడక ఎలా చూస్తారు' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్ కూడా ఇటువంటి దుర్మార్గులు వస్తారని ఊహించి ఉండరన్నారు. తొందరలోనే ప్రజలకు మంచి అవకాశం వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని తామంతా సీరియస్‌గా పని చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు అన్నీ గెలవాలని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. బహిరంగ సభలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ సరిహద్దులలో వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు సెల్యూట్ చేశారు. భారత సైన్యానికి అండగా నిలుద్దామన్నారు.